తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
05 డిసెంబర్ 2025
పేజీలు : 11
Follow :






## పీఎండిడికేవై అమలుకు కార్యాచరణ

**- నీతి అయోగ్ సీఈఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం**

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 4(జనం సాక్షి)బీ**
దేశవ్యాప్తంగా పిఎండిడికేవై (ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన)ను ఎంపిక చేసిన 100 జిల్లాల్లో అమలు చేసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని నీతి అయోగ్ సీఈఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులను ఆదేశించారు. కేంద్ర రైతు సంక్షేమ, వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన అమలు చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ పై గురువారం ఢిల్లీ నుంచి నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం పథకానికి ఎంపికైన ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ పథకం అమలుకు ఆయా జిల్లాల వారీగా సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులు తమ శాఖల పూర్తి వివరాలను,యాక్షన్ ప్లాన్ ను పిఎండిడీకేవై వెబ్సైట్లో ఈనెల 6లోగా అప్లోడ్ చేయాలన్నారు.ఇప్పటికే అమలు చేస్తున్న ప్రధానమంత్రి మిగతా 4లో..




- ... సై అంటున్న యువత
- గెలుపు కోసం ఆరాటం
- గ్రామాల్లో వేడెక్కిన రాజకీయాలు

# పార్టీల చూపు యువత వైపు

**కృష్ణ, డిసెంబర్ 4 (జనం సాక్షి):**
మండలం పరిధిలోని గుడేబల్లూర్, కున్సి ,తంగిడిగి,గ్రామంలోని, యువకులు, వ్యాపారస్తులు, స్థానిక ఎన్నికల పోరుకు పోటీ చేసి తమ సత్తా ఏమిటో చూపించాలని ఉన్నారు.గెలుపు కోసం ఆరాట పడుతు స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామ యువత ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి గ్రామంలో ఎన్నికల సందడి మొదలైంది. ఏ.. హొటల్లో చూసిన గుంపులుగా ఏర్పడి.. నేను పోటీ చేస్తా..!! నేను పోటీ చేస్తా.. సర్పంచ్ కి అని ఇప్పుడే చర్చించుకుంటు న్నారు. గ్రామ యువ కులు ప్రత్యేక దృష్టితో ఉన్నారు. ఇప్పటికీ గ్రామంలో సమస్యలపై ప్రశ్నించే గొంతు లాగా మారుతున్నారు. అన్ని రాజకీయ పార్టీలను యువ కులు రాజకీయ నాయకులుగా ప్రజాప్రతినిధులుగా మారాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఆయా రాజకీయ పార్టీల నుండి పార్టీ అభ్యర్థిగా గుర్తింపు కోసం ఎదురుచూస్తున్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో ఎక్కువ మంది యువకులు పోటీ చేసేందుకు బలపడుతున్నారు. చాలా మంది యువకులు డిగ్రీలు చదివి ఎలాంటి ఉద్యోగం ఉపాధి లేకపోవడంతో స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేయాలని ఆలోచన చేస్తు న్నారు. ఆర్థికంగా ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన యువకులు ఈ దఫా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయాలు రాణించాలని ఆరాట పడుతున్నారు. రాజకీయ పార్టీలు సైతం యువత రాజకీయంలోని రావాలని పిలుపు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి దీంతో 25 నుంచి 40 సంవత్సరాలు మధ్య యువకులు ప్రతి గ్రామంలో పోటీ చేయడానికి ఆసక్తి కన బరుస్తున్నారు. యువకులు రాజకీయాల్లోని వస్తే 30 సంవత్సరాలు పాటు స్థానికంగా ఉండి పార్టీలను పట్టుకొని ఉంటారని రాజకీయ పార్టీల ఆలోచన .ఈసారి రాజకీయ పార్టీలు స్థానిక పంచాయితీ,ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు యువతకు పార్టీ టికెట్లు ఇచ్చి పోటీలో ఉండే అవకాశం ఉంది.యువకులు పరిషత్ ఎన్నికల అయిన ఎంపిటిసి, జడ్పిటిసి సర్పంచ్ అవకాశాలను ఎన్నికలు సర్పంచ్, వార్డు సభ్యులు స్థానికులకు పోటీ చేసేందుకు పోటీ పడుతున్నారు. ఈసారి జరగబోయే సర్పంచి మండల పరిషత్తు ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి ప్రధాన రాజ కీయ పార్టీలలో యువతతో ఏ పార్టీ అవకాశం ఎక్కువ కల్పి స్తుందనేది ఆసక్తిగా మారింది. ఆర్థికంగా ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన యువకులు ఈ సారి జరగబోయే సర్పంచ్, వార్డు సభ్యులు స్థానికులకు పోటీ చేసేందుకు యువకులు కూడా నామినేషన్ వేస్తున్నా రు. ఈసారి జరగబోయే సర్పంచ్ ,మండల పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి ప్రధాన కార్యదర్శి కల్పిస్తుంది అనేది ఆసక్తిగా మారింది ఆర్థికంగా ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన యువకులు ఈ ఉదాహరణ చేసుకొని రాజకీయ విషయాలని యువకులు.ఎన్నికలు ఏకపక్షంగా కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు పోలవడంతో ఆ పార్టీ ముఖ్య నేతలు కాస్త నిలబడ్డారు. అయితే ఇప్పుడు పరిస్థితీ మారిపోతుంది. అని రెండేళ్ల పాలనలో ప్రభుత్వం వ్యతిరేకత యూరియా ఇబ్బందు లు హామీలమ్మల్లో వైఫల్యం లాంటి అంశాలు, తమకు కలిసి వస్తాయని బిఆర్ఎస్ లీడర్లు చెబుతున్నారు. పార్టీ పరంగా మండల స్థాయిలో ముఖ్య నేతలతో చర్చించిన తర్వాత అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియ పూర్తి చేస్తున్నా రు. ఇప్పటికే కృష్ణ మండలం మక్తల్ నియోజకవర్గం సంబంధించి ఎన్నికల సమావేశాలు మిగతా 4లో..

# జోరందుకున్న నామినేషన్ల పర్వం

## కోలాహలంగా నామినేషన్ల కేంద్రాలు

**న్యాల్ కల్, డిసెంబర్ 04, (జనం సాక్షి) :**
శ్రీ దత్త జయంతి, పౌర్ణమి పర్వదినం సందర్భంగా.. గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులుగా నామినేషన్ వేసేందుకు అభ్యర్థులు అధిక సంఖ్యలో తరలిరావడంతో గురువారం మండలంలోని నామినేషన్ కేంద్రాల ఆవరణ కోలాహలంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మూడవ విడతలో రెండవ రోజు గురువారం నామినేషన్ల పర్వం జోరందుకుంది. మండల ఎన్నికల నిర్వహణాకారిణి, ఎంపీడీఓ ఇఫత్ పర్యవేక్షణలో మండలంలో ప్రత్యేకంగా 5 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ కేంద్రాలైన న్యాల్ కల్, చాల్కి, మిర్జాపూర్ (బి), గుంజేటి, మామిడిగి గ్రామాల్లోని నామినేషన్ కేంద్రాల ఆవరణ కోలాహలంగా మారింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నామినేషన్ల పర్వం కొనసాగేందుకు స్థానిక ఎస్సై సుజిత్ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.



మండలంలోని 8 క్లస్టర్ గ్రామాల్లోని సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు 5 నామినేషన్ కేంద్రాలకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు, పార్టీలకు చెందిన మద్దతుదారుల అభ్యర్థులు, స్వతంత్రంగా పోటీ చేసిన అభ్యర్థులు, డప్పుల దరువులు, కళాకారుల విన్యాసాలు, ఆట పాటలతో సందడి చేశారు. మండలంలోని మల్గి, డప్పుర్, చినిగేపల్లి, హద్దునూర్, రత్నాపూర్, అత్నూర్, వడ్డీ, గుంజేట్టి, గంగువార్, మెటల్ కుంట, తదితర గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యులు తరలివచ్చి నామినేషన్లను దాఖలు చేశారు. డప్పుర్ గ్రామానికి చెందిన బారాస, మల్గి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అధిక సంఖ్యలో తరలివచ్చి న్యాల్ కల్ లోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ



నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నామినేషన్ దాఖలు వేసేందుకు తరలి వెళ్లారు. ఈ నెల 5, శుక్రవారంతో నామినేషన్ల పర్వం ముగియనుంది.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి బ్యూరో డిసెంబర్ 4 జనం సాక్షి**
ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో గురువారం మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణకు ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య భట్టు, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛయుత వాతావరణంలో నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని అన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడమే కీలకమని,అలాకాకుండా పిఓలు ఏపీఓల విధుల్లో జోక్యం చేసుకోరాదని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరుగుతుందా లేదా పరిశీలన చేయడం మైక్రో అబ్జర్వర్ల ప్రధాన బాధ్యత అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే అబ్జర్వర్లకు తెలియజేయాల్సిన బాధ్యత మైక్రో అబ్జర్వర్లపై మిగతా 4లో..

# విద్యతో పాటు క్రీడలు అవసరం

◆ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ◆ పటాన్చెరులో నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాలల క్రీడా పోటీలు

**పటాన్చెరు డిసెంబర్4(జనంసాక్షి)**
ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో పటాన్చెరు ప్రైవేట్ రికగ్నైజ్డ్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రైవేట్ పాఠశాలల క్రీడా పోటీలను ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందిస్తే మానసిక వికాసం, శారీరక ధారుడ్యం లభిస్తుందని తెలిపారు. ర్యాంకుల మాయలో పడి క్రీడలను నిర్లక్ష్యం చేయవద్దని పాఠశాల




యాజమాన్యాలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందించడంతో పాటు.. ఆధునిక వసతులతో స్టేడియాలు అందుబాటులోకి తీసుకొని వస్తున్నామని తెలిపారు. పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, టిఆర్ఎస్ఎంఏ రాష్ట్ర కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్



నియోజకవర్గ అధ్యక్షులు సాయి తేజ, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఎస్సై మహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

సర్పంచ్ ,వార్డ్ మెంబర్ అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం
సంగారెడ్డి మండలం ఎంపీడీవో, నిహారిక

**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 04 (జనం సాక్షి)**
సంగారెడ్డి మండలం లోని 11 గ్రామపంచాయతీలకు నిర్వహిస్తున్న సర్పంచ్, వార్డ్ మెంబర్ల అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని, గురువారం సంగారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నిహారిక మాట్లాడుతూ, స్థానిక సంస్థ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్లు అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. అభ్యర్థులు ఖర్చు సమాచారాన్ని తప్పనిసరిగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అభ్యర్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో జే .బసవయ్య, అకౌంట్ ఆఫీసర్ ప్రేమలత, సోము సింగ్, సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల ప్రచార జోరు





**సదాశివపేట డిసెంబర్ 4(జనం సాక్షి)**
గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. మండల పరిధి మద్దికుంట , కోనాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు దేవుల నాయక్, చిరంజీ దశరథ్ లు వారి వారి గ్రామాల్లో వార్డు మెంబర్ల సభ్యులు,స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తమను గెలిపిస్తే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో గ్రామాని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొణిజేటి రోశయ్యకు నివాళులు

**హుస్నాబాద్ డిసెంబర్ 4 జనం సాక్షి :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు 04-12-2021 తేదీన హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య గారి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. గౌరవ కమిషనర్ టి. మల్లికార్జున్ గారి ఆధ్వర్యంలో రోశయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొని రోశయ్య గారి సేవలను స్మరించుకున్నారు.





## ఉత్తర్వు కాపీ సజావుగా అందే విధంగా చూడాలి

జిల్లా కలెక్టర్, ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో డిసెంబర్ 4 జనంసాక్షి**
ఎన్నికల విధులు కేటాయించిన పోలింగ్ సిబ్బంది అందరికీ ఉత్తర్వు కాపీ సజావుగా అందే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ తొలివిడత ఎన్నికలు జరిగే అయిదు మండలాలకు సంబందించి ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో రెండవ ర్యాండమైజెషన్ ప్రక్రియ ద్వారా మండలానికి టీములను కేటాయించారు. ఘనపూర్ మండలానికి సంబంధించిన 29 గ్రామ పంచాయతీలకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ పోలింగ్ అధికారి ఒక టీమ్ చొప్పున 211 టీమ్ లను, 1o2 చొప్పున 36 టీమ్ లను, 1o3 ఒక టీమ్‌ను వెరసి 248 టీములు ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. గోపాల్పేట మండలానికి సంబంధించి 15 గ్రామ పంచాయతీలకు 1o1 (70) టీమ్ లు, 1o2 (61) టీములు, 1o3 (5) టీములు వెరసి 136 టీములు కేటాయించారు. పెద్దమందడి మండలములోని 23 గ్రామ పంచాయతీలకు 1o1 (167) టీములు, 1o2 (45)టీములు వెరసి 212 టీములు కేటాయించారు. యేదుల మండలానికి సంబంధించిన 11 గ్రామ పంచాయతీలకు 1o1 (78) టీములు, 1o2 (24) టీములు వెరసి 102 టీములును కేటాయించారు. రేవల్లి మండలానికి సంబంధించి 9 గ్రామ పంచాయతీలకు 1o1 (50) టీములు, 1o2 (32) వెరసి 82 టీములను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఇప్పుడు కేటాయించిన టీముల నుండి మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా పోలింగ్ సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరుగుతుంది. వనపర్తి జిల్లా సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, వ్యయ పరిశీలకులు యం. శ్రీనివాసులు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డి.పి.ఓ తరుణ్ చక్రవర్తి, డివిజనల్ పంచాయతీ అధికారి రఘుపతి రెడ్డి ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలు



**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 4 (జనం సాక్షి)**
మాజీ ముఖ్యమంత్రి కీ.శే. డాక్టర్ కొనిదేటి రోశయ్య నాలుగవ వర్ధంతి వేడుకలు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సంగారెడ్డి పట్టణలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ప్రభుత్వ తరపున జిల్లా స్పోర్ట్స్ అధారిటీ యువజన శాఖ అధికారి కాసిం,, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికిసంగారెడ్డి జిల్లా ఆర్య వైశ్య మహాసభ , పట్టణ ఆర్య వైశ్య సంఘం , టిపిసిసి జనరల్ సెక్రమటరీ తోపాజీ అనంతక్రిష్ణ జిల్లా అధ్యక్షులు బెజిగం శ్రీనివాస్ గుప్త,హాజరయ్యారు. ఈ సందర్భంగా తోపాజీ అనంతక్రిష్ణ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చింది మహాగాంధీ వైశ్యుడు అయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుకు పొట్టిశ్రీరాములు వైశ్యుడు ప్రాణాలు అర్పిస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకై అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీతోని చెప్పి మెప్పించి తెలంగాణ వచ్చే విధంగా రోశయ్య, ఇచ్చిన సమాచారం నిమిత్తం సోనియా గాంధీ, తెలంగాణ, ఆంధ్రను విభజించి తెలంగాణ ఇవ్వడం జరిగిందని అన్నారు. కాబట్టి ఈ దేశంలో వైశ్యుల పాత్ర ఎంతో గొప్పదైనదని చెబుతూ రోశయ్య, ముఖ్యమంత్రి ఒక పర్యాయం, 16 సార్లు ఫైనాన్స్ మినిస్టర్, కాంగ్రెస్ హాయంలో విద్యుత్ శాఖా మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా, ఎమ్మెల్సిగా , తమిళ్నడు, కర్నాటక గవర్నర్గా విధులు నిర్వహించి చిరస్మరణీయు దయ్యాడని అన్నారు. వైశ్య మహా సభ తరవున నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో మ్యాడం రాధాకిషన్, బుచ్చిలింగం, కొత్త రవీందర్, రామక్రిష్ణ, మదన్ మోహన్, పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి వందన సమర్పణ నామా భాస్కర్ చేశారు.

## మద్దిమడుగు అంజన్న వార్షిక బ్రహ్మోత్సవాలు

- డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డా వంశీకృష్ణ

**అచ్చంపేట డిసెంబర్ 4 (జనం సాక్షి):**
నియోజకవర్గ పరిధిలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలిసిన పిలిస్తే పలికే.. భక్తుల కొంగుబంగారంగా పిలువ బడుతున్న శ్రీ పబ్బతి మద్దిమడుగు అంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో, చైర్మన్ పాలకమండల సభ్యులు వేద పండితులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి స్వామివారి ఆలయంలో ఎమ్మెల్యే



డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో రంగాచారి, మద్దిమడుగు దేవస్థానం చైర్మన్ రాములు నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ పాలకమండలి సభ్యులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూపకల్పన, పరంజాలపై గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులకు అవగాహన





**పటాన్చెరు డిసెంబర్ 4 (జనం సాక్షి)**
నిర్మాణంలో కాంక్రీటుకు కావలసిన ఆకారాన్ని ఇవ్వడానికి ఉపయోగించే ఫార్మ్ వర్క్ (రూపకల్పన), నిర్మాణ పనులలో ఎత్తులో ఉన్న ప్రదేశాలకు చేరడానికి, పనిముట్లు కార్మికులకు ఇవ్వడానికి ఉపయోగించే పరంజాల గురించి గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు క్షేత్ర సందర్శనలో స్వీయ అనుభవాన్ని గడించారు. వాస్తవ సమయంలో ఫార్మ్ వర్క్, స్కాఫోల్డింగ్ లపై లోతైన అవగాహనను పొందారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు అమిత్ భట్టాచార్య, తపతి తపస్విత భంజా మార్గదర్శనంలో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఐదో సెమిస్టర్ విద్యార్థులకు ఈ క్షేత్ర స్థాయి సందర్శనను ఇటీవల నిర్వహించారు. ఫార్మ్ వర్క్ పద్ధతులను స్వయంగా చూడటానికి, ఇందులో ఉన్న భాగాలను అధ్యయనం చేయడంతో పాటు వాస్తవ నిర్మాణ ప్రాజెక్టులలో ఉపయోగించే పద్ధతులను అన్వేషించడానికి ఈ క్షేత్ర సందర్శన విద్యార్థులకు ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది. కలప, ప్లైవుడ్, లోహంతో సహా వివిధ రకాల ఫార్మ్ వర్కులను విద్యార్థులు పరిశీలించి, నిర్దిష్ట నిర్మాణ అవసరాల ఆధారంగా వాటిని ఎలా ఎంచుకుంటారో తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న భవనాన్ని సందర్శించడం ద్వారా విద్యార్థులు సిద్ధాంతం, అభ్యాసం మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించగలిగారు. లోడ్ బదిలీ విధానాలు, మద్దతు వ్యవస్థలు, నిర్మాణ క్రమం వంటి కీలకమైన అంశాలపై వారి అవగాహనను మెరుగుపరచుకున్నారు.

# 'లక్ష' వదిలి లక్ష్యం వైపు...

### ఖిల్లా బిజెపి సర్పంచ్ అభ్యర్థి సిరిసాల సాయి కృష్ణవేణి





**ఖిల్లా ఘనపురం, 04, డిసెంబర్,( జనం సాక్షి):**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రానికి చెందిన భాజపా పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి సిరి సాల సాయి కృష్ణవేణి స్థానిక సంస్థల మొదటి దశ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ పడుతున్నారు. ఇప్పటికే కృష్ణవేణి కీ గ్రామ ప్రజలు, యువత, మహిళలు నుండి విశేష స్పందన లభిస్తుంది. ప్రజాదరణ పొందిన ఆమె వైపే గెలుపే లక్ష్యంగా ప్రజల మద్దతు పొందారు. భాజపా పార్టీ మండల బి. జే. వై. ఎం. ప్రధాన కార్యదర్శి సిరి సాల సాయినాథ్ నియోజక వర్గ ప్రజలకు సూపరిచితులు. ఆయన సతీమణి సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థి భాజపా బలపరచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు, లక్షల్లో జీతాలు వదలి ప్రజా సేవే లక్షంగా ముందుకు వచ్చిన కృష్ణవేణి కీ గ్రామ ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది అన్ని వర్గాల ప్రజలు ఈ ఎన్నికలలో సిరి సాల కృష్ణవేణి కీ మద్దతుగా తెలుపుతున్నారు ప్రజల అమూల్యమైన ఓటు ను బ్యాట్ గుర్తు కు వేసి మద్దతుగా తెలపాలని అభ్యర్థి సాయి కృష్ణవేణి కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, లక్షల్లో ఉద్యోగం వదలి రాజకీయాల్లో రాణించాలని నా వంతు సేవ గ్రామానికి చెయ్యాలని ముందుకు వచ్చానని గ్రామ ప్రజలు, యువత మద్దతు లభిస్తోంది. భాజపా సిద్ధాంతాలను తూచ తప్పకుండ పాటిస్తూ నీతి నిజాయితీ తో ప్రజా సేవలో ముందు ఉంటామని గ్రామ ప్రజలు అశ్వీరాధించాలని సాయి కృష్ణవేణి మన స్పూర్తితో ఆశీర్వదించాలని కోరారు.

# మూడో విడత సర్పంచ్ వార్డ్ మెంబర్

### నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎస్సై హిమబిందు

**శ్రీరంగాపూర్ :** శ్రీరంగాపూర్ మండలం పరిధిలోని వివిధ ఐదు క్లస్టర్లను నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న ఆ గ్రామాలలో జరుగుతున్న మూడో విడత సర్పంచ్ వార్డు మెంబర్ల నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఆ కేంద్ర పరిధిలోని గుంపులు గుంపులుగా ఎవరు ఉండదని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హిమబిందు



,కానిస్టేబుల్ భగీరథ,వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచు సమయంలో జాగ్రత్తలే రక్షణ

### ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 04(జనం సాక్షి ):**
చలి కాలం ప్రారంభమై జిల్లా వ్యాప్తంగా ఉదయం, రాత్రి వేళల్లో పొగమంచు తీవ్రంగా ఏర్పడుతున్న నేపథ్యంలో రోడ్లపై దృష్టి తగ్గడం, ముందున్న వాహనాల దూరం అంచనా కష్టపడడం వంటి ప్రమాదాలు పెరిగే అవకాశం ఉన్నందున, ప్రమాదాలు నివారించడం కోసం డ్రైవర్లు తప్పనిసరిగా కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి సూచించారు. పొగమంచు వలన రోడ్డు, సిగ్నల్స్, పాదచారులు, వాహనాలు స్పష్టంగా కనిపించక పోవడం వల్ల చిన్న అజాగ్రత్త కూడా పెద్ద ప్రమాదంగా మారే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. అందుకే డ్రైవర్లు ముందుగా బయలుదేరడం, అతివేగాన్ని నివారించడం, లోబీమ్ లైట్లు వాడటం, సురక్షిత దూరం పాటించడం వంటి సూచించిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

# ఊపందుకున్న రెండో రోజు నామినేషన్లు పర్వం

### - సర్పంచ్ అభ్యర్థిగా 26, వార్డు సభ్యులుగా 53

**కృష్ణ, డిసెంబర్, 4 (జనం సాక్షి):**
మండలం పరిధిలోని రెండో రోజు నామినేషన్ పర్వం 4 క్లస్టర్ లో ఉపొందుకున్నాయి. కృష్ణ క్లస్టర్ లో 11, సర్పంచు అభ్యర్థులు గా, 32, వార్డు అభ్యర్థిగా లు , గుడేబల్లూరు క్లస్టర్ లో సర్పంచ్ అభ్యర్థిగా 5, వార్డు అభ్యర్థిగా 10, ముడుమల్ క్లస్టర్ లో సర్పంచ్ అభ్యర్థిగా 5 వార్డు అభ్యర్థిగా 2, కున్సి క్లస్టర్ లో సర్పంచ్ అభ్యర్థిగా 5 వార్డు అభ్యర్థిగా 9 , మొత్తం సర్పంచ్ అభ్యర్థిగా 26, వార్డు అభ్యర్థిగా 53 నామినేషన్లు దాఖలు అయ్యాయి అని రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల, తదితరులు పాల్గొన్నారు.



# వార్డు సభ్యునిగా సోమ సంతోష్ నామినేషన్

**కృష్ణ, డిసెంబర్ 4 (జనం సాక్షి):**
గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రక్రియంగాలో బాగంగా గురు వారం గుడేబల్లూర్ గ్రామం, వార్డు నెంబర్ రెండు, వార్డుకు సోమ సంతోష్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాభివృద్ధి, వినూత్నంగా సేవలు పారదర్శక పరిపాలన తన లక్ష్యాన్ని పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని, అందరూ ఆశీర్వదించి, ఏకమై ఓటు వేసి గెలిపించాలని కోరారు. బోల్ల వెంకటేష్ ముస్క రాము, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీ రఘు స్వామి,సి తిమ్మరాజు, సాయి చరణ్ , నామినేషన్ దరఖాస్తులు తీసుకున్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీని పర్యవేక్షించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 4(జనం సాక్షి)**
:గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి పంపిణీని కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని శ్రీ దత్త బృందావన్ బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. జిల్లాలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే కోస్గి, కొత్తపల్లి, గుండుమల్, మద్దూర్ మండలాలలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక కోసం అవసరమైన బ్యాలెట్ పేపర్లు,బాక్సులు, ఇతర సామాగ్రి అన్ని సరిగ్గా ఉన్నాయా లేదా అని కలెక్టర్ సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ ల ఎన్నిక కోసం, వార్డు సభ్యుల ఎన్నిక కోసం ముద్రించిన బ్యాలెట్ పేపర్లను కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగా రెండు, మూడో విడత ఎన్నికల కోసం సిద్ధం చేస్తున్న బ్యాలెట్ బాక్స్ లను ఆమె పరిశీలించి, ఇంకా ఏమైనా అవసరమైతే తెప్పించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డిపిఓ సుధాకర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, మద్దూరు, గుండుమల్ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# దత్తాత్రేయుడిని దర్శించిన గుర్రపు మచ్చెందర్

**నాగల్గిద్ద డిసెంబర్ 04 (జనంసాక్షి)**
నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో గురువారం దత్త జయంతి సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం వారిని ఆలయ వ్యవస్థాపకులు చిన్ని మధుకర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్ రెడ్డి,షర్నయ్య స్వామి, కృష్ణ,ప్రశాంత్ తదితరులు ఉన్నారు.





## డీసీసీ అధ్యక్షుడి ప్రమాణాస్వీకారంలో పార్టీ అనుబంధ విభాగాల కార్యకర్తలు పాల్గొనాలి

**- కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు**

**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 04(జనం సాక్షి ):**
నేడు శుక్రవారం జరిగే నూతన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం వారు విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. సంజీవ్ ముదిరాజ్ ఇంటి నుంచి భారీస్థాయిలో ర్యాలీ పార్టీ కార్యాలయం వరకు ఉంటుందని, అనంతరం కార్యాలయంలో ఆయన బాధ్యతలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుబంధ విభాగాల శ్రేణులు పాల్గొనాలని వారు కోరారు. సమావేశంలో పార్టీ ఎస్టీసెల్ నాయకుడు కిషన్ నాయక్, నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ చైర్మన్ సాయిబాబా, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, జిల్లా యువజన అధ్యక్షులు అవేజ్ అహ్మద్. మైనార్టీసెల్ అధ్యక్షులు ఎండి. ఫయాజ్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షు లు రాములుయాదవ్ ఆక్బర్ వెంకటేశ్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీల చూపు యువత వైపు




నిర్వహిస్తూ పరిస్థితులు అభ్యర్థులు వివరాలు సేకరిస్తున్నారు. బిజెపి కూడా తమ ఉనికిని కాపాడేందుకు ప్లాన్ చేస్తున్న, అసెంబ్లీ ఎన్నికల్లో పోలిస్తే పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటు శాతం పెరిగిందని ఈసారి ఎక్కువ సర్పంచ్ స్థానాల్లో గెలుచుకుంటామని, బిఆర్ఎస్ భావిస్తుంది అదేవిధంగా అధికార పార్టీ కాంగ్రెస్ కూడా రెట్టింపు ప్రాంతం మొదలయ్యింది. నియోజక వర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం, అరుదైన పేదలకు సంక్షేమ పథకాలు, విజయ వంతంగా అందించడం మహిళలకు వడ్డీ లేని రుణాల, అందించడం ఈ మధ్యలోనే ఇందిరమ్మ పేరిట నాణ్యతగల, చీరాల పంపిణీ చేయడం, తమకు కలిసివచ్చే వచ్చే అంశంగా చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్, బిఆర్ఎస్ లో, రెండు ప్రధాన పార్టీలు సర్పంచ్ ఎన్నికలకు ప్రతిష్టాత్మకంగా తీసుకొని మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.





## మాథ్స్ పోస్టర్ - వర్క్‌బుక్స్ ఆవిష్కరించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్4(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లాలో జరుగుతున్న చదువుల పండుగ"కార్యక్రమం కింద,విద్యార్థుల గణాంక సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో అమలు చేస్తున్న వేద గణితం,సూపర్ మాథ్స్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్– వర్క్‌బుక్స్ ను గురువారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ

వేదిక్ మాథ్స్ కార్యక్రమాన్ని మరింత సమగ్రంగా, ఫలితాల దిశగా అమలు చేయాలి. ఇందుకు పాఠశాలల ఉపాధ్యాయులు కూడా చురుకైన భాగస్వామ్యం చూపించి, విద్యార్థులను నిరంతరం ప్రోత్సహించాలని" ఆమె సూచించారు.కాగా ఈ ప్రోగ్రామ్ ద్వారా జిల్లాలోని ఎంపిక చేసిన 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 4,407 మంది విద్యార్థులకు వేగవంతమైన గణన, లాజికల్ థింకింగ్, ప్రాథమిక గణిత నైపుణ్యాల పటిష్ఠతపై 90 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించబడుతు ందని వేదిక్ మాథ్స్ ఆధారంగా రూపొందించిన ఈ పాఠ్యాంశం విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు పోటీ పరీక్షల పట్ల కూడా అవగాహన కల్పించడం జరుగుతుంది.జిల్లాలో ఎంపిక చేసినకోస్గి, మద్దూరు, గుండుమల్, కొత్తపల్లె మండలాల్లో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందనీ, వేద గణితం ద్వారా త్వరిత గణన నైపుణ్యాల పెంపు,ప్రతి పాఠశాలలో ప్రత్యేక శిక్షణ తరగతులు,లెక్కలపై భయాన్ని తొలగించి విశ్వాసం పెంచడం,ప్రాథమిక గణిత మూలభూతాలను సులభ పద్ధతులతో నేర్పడం,విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యాల అభివృద్ధి,చదువుల పండుగ" లో భాగంగా ప్రారంభమైన ఈ వేదిక్ మాథ్స్ ప్రోగ్రాం, నారాయణపేట విద్యార్థుల్లో లెక్కల వేగం, ఖచ్చితత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా కీలక పాత్ర పోషించనుందని ఏ ఎం ఓ విద్యాసాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ శ్రీ ప్రణయ్ కుమార్, సరోజినీ స్మార్ట్ లర్నింగ్ ప్రతినిధులు మురహరి దోసల, నిహారిక పాల్గొన్నారు.

## రోశయ్య సేవలు చిరస్మరణీయం



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 4( జనం సాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్‌గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్‌లో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు..అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందిం చారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్, కలెక్టరేట్ ఏ.వో. శ్రీధర్, డిపిఆర్ఓ రషీద్, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు

ఉంటుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తూ ఎలాంటి తప్పిదాలు ఉల్లంఘనలు జరిగిన ఎన్నికల పరిశీలకుల దృష్టికి తీసుకుపోవాల న్నారు. పోలింగ్ విధానాన్ని నిశితంగా పరిశీలించి మైక్రో అబ్జర్వర్లకు ఇచ్చిన ఫార్మట్‌లోనే నివేదిక సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పోలింగ్ రోజున ఉదయం 6:00 కల్లా మైక్రో అబ్జర్వర్లు నిర్దేశించిన పోలింగ్ కేంద్రా నికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. మైక్రో అబ్జర్వర్లు తాము ఫిల్ చేయాల్సిన చెక్ లిస్ట్ ను చాలా జాగ్రత్తగా పూర్తి చేయాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ పరిధిలో ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉంటే అన్ని చెక్ లిస్ట్ లు సమర్పి ంచాల్సి ఉంటుందని తెలియజేశారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల కమిషన్ తరఫున కళ్ళు చెవుల లాగా పనిచేయాలని సూచి ంచారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని పరిశీల కులు తెలియజేశారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్, ట్రైనర్ శ్రీనివాసులు, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎండిడికేవై అమలుకు కార్యాచరణ

కృషి సమ్మన్ నిధి,ఫసల్ బీమా యోజన,మత్స్య సంపద యోజన,మత్స్య కిసాన్ సమృద్ధి సహ యోజన పిఎండిడికేవై కు సమన్వయం చేసుకొని రైతులు,వ్యవసాయ సంబంధ శాఖలకు చెందిన ఇతర లబ్ధిదారులు ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా నోడల్ అధికారి పౌసుమి బసు మాట్లాడుతూ పీఎండిడికేవై అమలుకు ఇప్పటికే గద్వాలలో పర్యటించి సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఆయా శాఖల పూర్తి సమాచారంతోపాటు యాక్షన్ ప్లాన్ ప్రకారం పథకాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. గద్వాల ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ మాట్లాడుతూ పీఎండీడికేవై ద్వారా ఈ జిల్లాలోని రైతులు ప్రయోజనం పొందేలా అవసరమైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖతోపాటు అనుబంధ రంగాల లబ్ధిదారులందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు సంబంధిత అధికారులు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికే పలుమార్లు అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక గురించి తగు సూచనలు చేశామన్నారు. ఆయా శాఖల సమగ్ర వివరాలను సంబంధిత వెబ్సైట్లో లాగిన్ తీసుకొని ఈనెల ఆరవ తేదీలోగా అప్లోడ్ చేయాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి,కోపరేటివ్ అధికారి శ్రీనివాసులు, డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రచార ఖర్చు ప్రతి పైసా నమోదు చేయాలి

**ప్రచార నిమిత్తం ఉపయోగించే వాహనాలకు స్థానిక ఎమ్మార్వో అనుమతి తప్పనిసరి**

**వ్యయ పరిశీలకుల తనిఖీకి పూర్తి రికార్డులతో హాజరు కావాలి**

**జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్**



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 04 జనం సాక్షి**

ఎన్నికలలో పోటీచేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చులకు సంబంధించి ప్రతి పైసా నమోదు చేయాలనీ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు పూర్తి ఖర్చుల రికార్డులతో వ్యయ పరిశీలకుల పరిశీలనకు మూడుసార్లు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. రెండవ విడత ఎన్నికలు జరుగనున్న అందోల్, చౌటకూర్, పుల్కల్, వట్పల్లి, రాయికోడ్, ఝరాసంగం, జహీరాబాద్, మొగుడంపల్లి, కోహిర్, మునిపల్లి మండలాలకు సంబంధించి డిసెంబర్ 8 న మొదటి విడత, డిసెంబర్ 10న రెండవ విడత, డిసెంబర్ 12న మూడవ విడత గా మూడుసార్లు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో మూడవ విడత ఎన్నికలు జరుగనున్న కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాలకు సంబంధించి డిసెంబర్ 11 న మొదటి విడత, 13న రెండవ విడత, 15న మూడవ విడత గా మూడుసార్లు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఆయా తేదీలలో సంబంధిత మండల పరిషత్ అధికారి కార్యాలయంలో ఉదయం 10 నుండి 5 గంటల మధ్య ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలనకు హాజరుకాని అభ్యర్థికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. నోటీసులకు సరియైన సంజాయిషీ లేనట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు, సంబంధిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదీలలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. 2011 జనాభా లెక్కల మేరకు 5 వేలకు పైగా జనాభా గల గ్రామపంచాయతీలలో సర్పంచి అభ్యర్థి గరిష్ట వ్యయ పరిమితి రెండు లక్షల 50 వేలు కాగా, వార్డు మెంబర్లకు 50 వేల వ్యయ పరిమితి గలదని , 5 వేల లోపు జనాభా గల గ్రామపంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థికి గరిష్ట వ్యయపరిమితి 1.5 లక్షలు, వార్డ్ మెంబర్ కు 30 వేలు అని తెలిపారు.

పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార నిమిత్తం ఉపయోగించే వాహనాలకు స్థానిక తహసిల్దార్ దగ్గర అనుమతి పొందాలని , అనుమతి లేకుండా వినియోగించి నట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికలలో ఖర్చు చేసే ప్రచార ఖర్చులకు సంబంధించి ప్రతి పైసాను తమ ఖర్చుల ఖాతాలో చూపించాలని ఆయన సూచించారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి

**- గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్**

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 4 (జనం సాక్షి)**

గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. గురువారం మొదటి విడత ఎన్నికలు జరిగే గద్వాల మండలం వీరాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో కూడా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తుండడంతో ఓటర్లకు తగిన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలో ఉన్న మొత్తం ఓటర్ల సంఖ్య, ఇతర వివరాలను అడిగారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు, ఇతర సిబ్బందికి అవసరమైన ఫర్నిచర్ సిద్ధం చేయాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే దివ్యాంగులు,వృద్ధులకు రాంపులు లేనిచోట వీల్ చైర్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగంకు తగిన ఆదేశాలు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో గద్వాల ఎంపీడీవో శైలజ, పంచాయతీ కార్యదర్శి రోజా రాణి, తదితరులున్నారు.




# కన్న ఊరు రుణం తీర్చుకోవడానికి నేను సైతం

**బిఆర్ఎస్ వాకిటి సంతోష్**





**కృష్ణ, డిసెంబర్ 4 (జనం సాక్షి):**

మండలం, గుడేబల్లూర్ బిఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు వాకిటి సంతోష్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. భారీ జన, సందోహం మధ్య గ్రామంలో పలు, వాడలలో పర్యటిస్తూ ప్రజలను, మందలిస్తూ, గ్రామ దేవతల దర్శనం చేసుకుని అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో నామినేషన్ దాఖలు చేశారు. మా ఊరు మాకు కన్నతల్లి లాంటిదని అలాంటి ఊర్లో పుట్టినందుకు నా క కర్తవ్యంగా ఈ గ్రామ అభివృద్ధిలో పాల్గొనాలంటే నేను సర్పంచ్ పదవిని అధిరోహించాలని ఆ రక మైనటువంటి నమ్మకంతో నాకు ఓటు వేసి పట్టం కడిగే గ్రామాభివృద్ధిలో ముందు ఉంటారని ప్రజ,ల ఆపద కష్టసుఖాలు వెంట ఉంటానని ఈ సందర్భంగా అన్నారు.అయన వెంట గ్రామ, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు భారీ ఎత్తున,






# ఏకగ్రీవం ఎన్నికైన సర్పంచ్‌లకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సన్మానం

**మహమ్మదాబాద్ డిసెంబర్ 4 జనంసాక్షి :** మండల పరిధిలోని అందాలగడ్డ తండ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా నేనావత్ రామచందర్ ఉప సర్పంచ్ హరిచందర్‌ను ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగింది. సర్పంచి ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లకు వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పూలమాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులో విద్యావంతుడైన హరిచందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే సొంత నిధులతో గిరిజన తండాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాఘవేందర్ రెడ్డి,సర్పంచి రామచందర్,ఉప సర్పంచ్, ఎన్ గోపాల్, హరిచందర్, వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ ఎస్ అభ్యర్థి



**కృష్ణ, డిసెంబర్ 4 (జనం సాక్షి) :** మండలం గురుజాల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ మద్దతుగా గురువారం బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శివరాజ్ పటేల్ హాజరై బిఆర్ఎస్ పార్టీ తరఫున నరసింగమ్మ సర్పంచ్ అభ్యర్థిగా కృష్ణ క్లస్టర్లలో నామినేషన్ దాఖలు చేశారు. గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై తమ మద్దతును ప్రకటించారు. పార్టీ అభ్యర్థిని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నాయకులు, పిలుపునిచ్చారు.

## సర్పంచ్ ఎన్నికల్లో విజయం ఖాయం : బిఆర్ఎస్



**కృష్ణ, డిసెంబర్ 4 (జనం సాక్షి):** మండలం కున్సి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా ఎమ్ సురేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఆనంతరం అదే విధంగా బిఆర్ ఎస్ అభ్యర్థులు 10 వార్డ్ లకు నామినేషన్ దాఖలు చేశారు. అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒకరు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# లైసెన్స్ ఉన్న వారు మాత్రమే నర్సరీలు నిర్వహించాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్**

**తూప్రాన్ డిసెంబర్ 4( జనం సాక్షి):** లైసెన్సు ఉన్నవారు మాత్రమే నర్సరీ నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ జిల్లా ఉద్యాన శాఖ అధికారి ప్రతాప్ సింగ్‌లు తెలిపారు. మండలంలోని కూరగాయ నర్సరీ ల యజమానులతో సమావేశంలో నర్సరీ యజమానులకు అధికారులు లైసెన్స్ కలిగిన వారు మాత్రమే నర్సరీ నిర్వహించాలని, బిల్ బుక్ మైంటైన్ చేయాలని, రిజిస్టర్లో మొలక శాతం నమోదు చేయాలని, రైతు వారి సేల్స్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని యజమానులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు, ఉద్యాన అధికారి రచన, ఉద్యాన విస్తరణాధికారి గోవిందు, రైతులు పాల్గొన్నారు.





## పల్లెల్లో జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ప్రచారం.

**మహమ్మదాబాద్ డిసెంబర్ 4 జనం సాక్షి :** మహమ్మదాబాద్ మండల పరిధిలో మంగంపేట్ చౌదర్పల్లి దేశాయిపల్లి పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది.ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మరియు పథకాల గురించి తెలిపారు.ఈ సందర్భంగా దేశాయిపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దొంగల మణెమ్మ మాట్లాడుతూ,గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులను గుర్తించి. దేశాయిపల్లి గ్రామ ప్రజలందరూ బ్యాటు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వార్డు నెంబరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి అడుగుజాడల్లో ..

- సర్పంచ్ బరిలో వాకిటి లక్ష్మీనారాయణ
- గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా ఆశీర్వదించండి



**కృష్ణ, డిసెంబర్ 4 (జనం సాక్షి):** మండలం గుడేబల్లూర్ గ్రామంలో, భారీ ర్యాలీలు, ఊరేగింపులతో, కాంగ్రెస్ పార్టీ సీనియర్, నాయకులు గ్రామపంచాయతీకి వెళ్లి సర్పంచ్ పదవికి వాకిటి లక్ష్మీనారాయణ, రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తానని ఆయన అన్నారు. సర్పంచ్‌గా ఎన్నికైతే అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్ళు ప్రత్యేకత తో పని చేస్తానని పేర్కొన్నారు తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు, మరమ్మత్తులు కాలువల, శుభ్రత ,యువత కోసం నైపుణ్య, రైతుల సమస్యల పరిష్కారం తమ ముఖ్య ప్రాధాన్యతని అన్నారు ప్రతి ఒక్కరు అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు

**నారాయణపేట డిసెంబర్ 4(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో నరసింహ అవధూత మఠంలో వైభవంగా దత్త త్రేయ జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా స్వామిడోలా రోహణం దత్త జయంతి గురువారం దత్తజయంతి వేడుకలు మఠం కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు సుప్రభా తసేవా పాదపుజ మహా అభిషేకం అలంకరణ మహిళ జోల పాట లతో డోలరోహణం నైవేద్యం మహా మంగళ హారతి సర్వదర్శనం అనం తరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. మఠం కమిటీ సభ్యు లు మహిళలు భక్తులు పాల్గొన్నారు.



# రేవంత్ స్వామికి అయ్యప్ప స్వాముల ఘన స్వాగతం

**శివ్వంపేట డిసెంబర్ 4 జనంసాక్షి :**

మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన సోంసాని రేవంత్ అయ్యప్ప స్వామికి ప్రియభక్తుడు, అతడు గత అక్టోబర్ 26న అయ్యప్ప స్వామిదీక్షను స్వీకరించారు. సికింద్రాబాద్ బషీర్ బగ్ అమ్మవారి దేవాలయం నుంచి ఆ ప్రాంతానికి చెందిన అయ్యప్ప స్వాములతో కలిసి రోజుకు 40 నుంచి 45 కిలోమీటర్లు చొప్పున 38 రోజు లు పాదయాత్ర గా శబరిమాల పులిమేడు మార్గం నుంచి స్వామివారి సన్నిధికి చేరుకొని సన్నిధానంలో అయ్యప్ప స్వామికి ఇరుముడి సమర్పించి, స్వామివారిని దర్శించుకున్నారు.

ఆయన సుమారు 1300 కిలోమీటర్ల పాదయాత్రను పూర్తి చేశారు. అయ్యప్ప స్వామి దీక్షను స్వీకరించిన గదా స్వామి అయిన రేవంత్ 40వ రోజున తన స్వగ్రామమైన శివ్వంపేట కు చేరుకోగా శివంపేట సన్నిధానానికి చెందిన అయ్యప్ప స్వాములు అందరూ తూప్రాన్-నర్సాపూర్ ప్రధాన రోడ్డుపైకి చేరుకొని గురువారం ఉదయం 11 గంటలకు రేవంత్ స్వామి అక్కడికి రాగానే డిజె సౌండ్, పటాకుల



శబ్దాలు, అయ్యప్ప స్వామి శరణు ఘోషలతో రేవంత్ స్వామికి ఘన స్వాగతం పలికారు. రేవంత్ అయ్యప్ప దీక్ష స్వామి వారి పాదాలకు పాలతో కడిగారు. అదేవిధంగా గ్రామస్తులు మహిళలు నీళ్ల బిందెల సాకాలతో ఘన స్వాగతం పలికారు.

తన పాదయాత్ర సహకరించిన సన్నిధానం స్వాములకు, బషీర్ బగ్ స్వాములకు రేవంత్ అయ్యప్ప స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గురు స్వాములు వజ్జ శ్రీనివాస్, ఇసుగారి అరుణ్, శెట్టిపల్లి రాములు, వజ్జ రాజు, పంబళ్ల సందీప్, పేరు స్వాములు శేరిపల్లి నరేష్, పంబళ్ల అజయ్, గాధస్వాములు వజ్జ ప్రవీణ్, రేవంత్, వజ్జ నాగరాజు, ఇసుగారి వంశీ, గంట స్వాములు వజ్జ నిరంజన్, కాంలేగారి శ్రీనివాస్, జోగిని నవీన్, వంజరి సాయి, వారాల సాయి, తన్నీరు గణేష్, పంబళ్ల రాము, కత్తి స్వాములు కుమ్మరి బాలాజీ, బాల్కంపేట మహేష్, వంజరి శ్యామ్, కాన్నే స్వాములు వజ్జ శ్రవణ్, మీనాజీ పేట ధన్ రాజ్, ఇసుగారి కార్తీక్, సదాల శివుడు, సోంసాని నాగరాజు, పంబళ్ల హర్షిత్ లతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు, సాధారణ స్వాములు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ వ్యతిరేకత రేవంత్ వ్యాఖ్యలను ఖండించండి

విహెచ్‌పి నేత పగుడాకుల బాలస్వామి

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్4( జనం సాక్షి):**



కాంగ్రెస్ రక్తంలోనే హిందూ వ్యతి రేకత దాగి ఉన్నదని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముక్ పగుడాకుల బాలస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసము..కాంగ్రెస్ పార్టీ అధి ష్ఠానం మెప్పు కోసము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువులపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యం కల్పిస్తూ.. హిందూ దేవి దేవతలను దూషించడం ముఖ్యమంత్రికి తగదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల మనోభావాలను,ఆరాధన పద్ధతులను అవమానించే విధంగా మాట్లాడటం రేవంత్ కు తగదన్నారు. హిందువుల అభిప్రాయాలను, పూజా విధానాలను ఎగతాళి చేసే వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని గురువారం బాలస్వామి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మొన్నటి జూబ్లీహిల్స్ ఎన్నికలలో "ముస్లిం అంటే కాంగ్రెస్..కాంగ్రెస్ అంటే ముస్లిం " అని బహిరంగంగా ప్రకటించిన రేవంత్ రెడ్డి .. నేడు మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ది పొందేందుకు హిందూ దేవి దేవతలను దూషించడం తీవ్ర నేరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ డిఎన్ఏ అంతా కూడా హిందూ వ్యతిరేకతతో కూడుకున్నదనే విషయాన్ని రేవంత్ రెడ్డి మరోసారి రుజువు చేశారని బాలస్వామి ఆరోపించారు. మరోసారి హిందూ విధానాలను,హిందూ ఆరాధన పద్ధతులను అవమానించే రీతిలో మాట్లాడితే బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. భేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు.

## ఏకగ్రీవ సర్పంచుకు మంత్రి దామోదర్ అభినందన



**రాయికోడు, డిసెంబర్ 4 (జనం సాక్షి)**

మండల పరిధిలోని కుసునూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా రాజశేఖర్ గౌడ్ తో పాటు పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు గాను గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిశారు. తదనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తో పాటు పంచాయతీ పాలకవర్గానికి మంత్రి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్క గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించుకో వాలని సూచించారు. కుసునూరు గ్రామపంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవంగా పాలకవర్గాన్ని ఎన్నిక చేసినందుకు మంత్రి దామోదర్ జిల్లా నాయకులతో పాటు మండల నాయకులకు కుసునూరు గ్రామ ప్రజాప్రతినిధులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్,నాయకులు కిష్టాగౌడ్, హనుమాన్ గౌడ్,రాధాకృష్ణ మెమోరియల్ కరెస్పాండెంట్ కె పాండు, ఆత్మ కమిటీ డైరెక్టర్ వి శ్రీనివాస్, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పౌర్ణమి సేవలు

**హుస్నాబాద్ డిసెంబర్ 4 జనం సాక్షి** :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ టౌన్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గురువారం (04-12-2025) ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా నిర్వహించే పంచామృతాభిషేకం, కుంకుమపూజ, చండి హోమం, తీర్థప్రసాదం, మహా అన్నదానాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహా అన్నదానం కార్యక్రమాన్ని బొలిశెట్టి పుష్పశివయ్య, సింగిల్ విండో చైర్మన్ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకన్న, రజిత, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సుమలత, వడ్డేపల్లి సంతోష్ చందన హోమాన్ని నిర్వహించగా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెదం లింగమూర్తి, చిత్తారి రవి, దేవాలయ మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ గౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్, చంద్రమౌళి గౌడ్, పూదరి వరప్రసాద్, మరియాల రాజిరెడ్డి, పిల్లి తిరుపతి, పున్నసది వల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు. దేవాలయ అర్చకులు తాటికొండ పరమేశ్వర్ శర్మ, కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవాలయ అర్చకులు తాటికొండ వినయ్ శర్మ, నందనం శ్రవణ్ శర్మ, కొండూరి శశాంక్ భరద్వాజ్, నీల కుమారస్వామి, పున్న హనుమంతు, గీకురు రమేష్, వీర రాజు సేవలు అందించారు. శ్రీ అమ్మవారి సేవల్లో దేవాలయ కార్యనిర్వాహణ అధికారి పి. కిషన్ రావు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధి ఆగడాలు అన్ని కావు



**హుస్నాబాద్ డిసెంబర్ 4 జనం సాక్షి:**
వంగ రామయ్య పల్లి గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి అతని భార్య వంగ విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శి ఈ ముగ్గురు కలిసి ఓ పేద కుటుంబానికి చెందిన భూమిని కబ్జా చేయడానికి గత పది సంవత్సరాలుగా బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇదే క్రమంలో ఇటీవల కుటుంబస్తులు ఇంటికి వచ్చి బాత్రూం కోసమని ట్రాక్టర్ రౌతు పోయించుకున్నారు. ఇదే అదునుగా భావించిన వెంకట్రాంరెడ్డి తన అనుచరులు మరుసటి రోజు తెల్లవారుజామున ట్రాక్టర్ ట్రిప్పు రవుతును గ్రామపంచాయతీ ట్రాక్టర్లో ఎత్తుకెళ్లారు. బాధితులు బండి లక్ష్మి ట్రాక్టర్కు అడ్డం వెళ్లి ఆపే ప్రయత్నం చేయగా వారిని నెట్టి వేస్తూ అడ్డు వస్తే చంపుతామని బెదిరించారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలే చోటు చేసుకున్నాయి. కాగా మాజీ ఎమ్మెల్యేకు రైట్ హ్యాండ్ గా ఉన్న వెంకటరామిరెడ్డి ఇలా చేయడం సరికాదు అంటూ గ్రామస్తులు అంటున్నారు. గ్రామ పెద్ద అని న్యాయం చేయమని వెళితే అందులో కాడికి దోచుకుంటున్నాడు. ఆ వలస కుటుంబ సభ్యులు ఒకరు ప్రింట్ పత్రికలో చేస్తున్న నువ్వెందుకు ఇలా అన్యాయం చేస్తున్నావ్ అని అడిగితే నువ్వు ఏమి చేసుకుంటావో చేసుకో అంటూ బెదిరించాడు. ఇట్టి విషయమై బాధితులు పలుమార్లు పోలీస్ స్టేషన్కు, మాజీ ఎమ్మెల్యే కు తమ గోడును వివరించిన ఎవరు పట్టించుకోలేదు. కాగా ఇటీవల వంగరామయ్య పల్లె గ్రామపంచాయతీ నూతన భవనం మరో వ్యక్తి భూమిలో నిర్మించి దారి బండి లక్ష్మి భూమిలో నుంచి తీశాడు అయితే ఆ ప్రైవేట్ భూమికి సిసి రోడ్డు వేరే ఉంది. పోలీసులు సైతం ఇలాంటి వారిని పట్టించుకోకపోవడం గమనార్హం. మా భూమిలో నుంచి బాట తీశారు .
వంగరామయ్య పల్లె నూతన గ్రామపంచాయతీ ఇటీవల నిర్మించారు అయితే దానికి బాట మాత్రం మా భూమిలో నుంచి తీశారు ఇదేమిటని ప్రశ్నిస్తే ఇది నా ఇష్టానుసారం అంటూ వెంకటరామిరెడ్డి అమ్ములను బెదిరిస్తున్నాడు దయచేసి అధికారులు అతనిపై చర్య తీసుకొని మాకు న్యాయం చేయగలరు. బండి లక్ష్మి కఠినంగా శిక్షించాలి పొట్టకూటి కోసమని వలస వెళ్లిన చిత్రహింసల గురి చేయడమే కాకుండా వారిని చంపుతామని బెదిరించడం హేయమైన చర్య గ్రామస్తుల భూములను కబ్జా చేయడం దారుణమని ఇలాంటి వారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలి.

- గొర్ల ఐలేష్ యాదవ్
రాష్ట్ర యాదవ చైతన్య వేదిక అధ్యక్షులు.

## శ్రీ పడమటి అంజన్నను దర్శించుకున్నమాజీ ఎమ్మెల్యే చిట్టెం రామన్న



**మక్తల్, డిసెంబర్ 04 (జనంసాక్షి)**
పడమటి అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా గురువారం పడమటి ఆంజనేయస్వామి వారిని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ ఈవో కవిత, ఆలయ ధర్మకర్త ప్రాణేష్ ఆచారి, పూజారులు రాఘవేంద్ర చారి అరవింద చారి మాజీ ఈవో రాఘవేందర్ వారిని ఘనంగా సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వారిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, చిన్నా హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జుట్ల శంకర్, నరసింహారెడ్డి, శివారెడ్డి, ఈశ్వర్ యాదవ్, సాగర్, వన్నెకారి రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఖిల్లా బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**ఖిల్లా ఘనపురం, 04,డిసెంబర్, (జనం సాక్షి):**
ఖిల్లా ఘణపురం మండల పరిధిలోని మామిడి మాడ గ్రామంలో గురువారం పలువురి బాధిత కుటుంబాలను మండల నాయకులతో కలసి పరామర్శించారు. ఇటీవల పొలం వద్ద ప్రమాదవశత్తు జారి పడడంతో తుంటిలో విరిగిపోయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బోయ డేగలి బుచ్చన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరంబుచ్చన్న తో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు గత నాలుగు రోజుల క్రితం మృతి చెందిన మామిడిమాడా జాన్మీయా కుటుంబాన్ని పరామర్శించారు. జాన్మియా మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామస్తులతో మాట్లాడి ఎన్నికల ప్రచార సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, లింగం, నరసింహారెడ్డి, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల పట్ల అప్రమతంగా ఉండాలి : ఎంపిడిఓ



**ఖిల్లా ఘనపురం, 04,డిసెంబర్, (జనం సాక్షి):**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల లో గురువారం ఏ.పి. ఓ.లా శిక్షణ సమావేశం తశిల్దర్, ఎం. పి. డి. ఓ. లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన లా ప్రకారం ఎన్నికలు సజావుగా నిర్వహించాలని ఈ ఎన్నికల విషయంలో ఎలాంటి సూచనలు కావాలన్నా పై అధికారుల తో సంప్రదించలన్నారు మీకు కేటాయించిన విధులలో నిబద్ధతతో పని చెయ్యాలని అనంతరం స్థానిక ఎన్నికల నియమ నిబంధనలను ఏ.పి.ఓ.లకు ఈ శిక్షణలో తెలియచేడం జరిగింది. ఈ కార్యక్రమం లో తశిల్దర్ సుగుణ, ఎం. పి. డి. ఓ.విజయ్ సింహ రెడ్డీ ఏ పి. ఓ.లు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాంబండ అదుర్స్



**శివ్వంపేట డిసెంబర్ 4 జనంసాక్షి:**
జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణం లో గురువారం జిల్లా స్థాయి ఇన్ స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శన అట్టహాసంగా ప్రారంభమైనది. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ లు జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన తిలకించి శివ్వంపేట మండల పరిధిలోని పాంబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసినటువంటి సౌర విద్యుత్ రైలు, ( గ్రీన్ ఎనర్జీ), గృహాలలో గ్యాస్ లీకేజీని సెన్సార్ ద్వారా గుర్తించడం అలాగే రైలు ప్రమాదాలు నివారించడంలో సెన్సార్లు ఉపయోగించడం వంటివి రూపొందించారు. వీటిని కలెక్టర్ పరిశీలించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు, అదేవిధంగా ఉపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీవాణి, సదన్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## మగానూర్ మండలంలో భారీగా నామినేషన్లు

**- సర్పంచ్ కు26,వార్డులకు 46 మంది నామినేషన్లు**



**మాగనూర్ డిసెంబర్ 3 (జనం సాక్షి)** గ్రామ పంచాయితీ 3వ విడత ఎన్నికల్లో భాగంగా గురువారం రెండో రోజు మండలంలో భారీగా నామినేషన్ల దాఖలు అయ్యాయి.సర్పంచ్ పదవికి 26 మంది,వార్డులకు 46 మంది నామినేషన్ వేయడం జరిగిందని ఎంపిడిఓ శ్రీనివాస్ తెలిపారు.మండల కేంద్రం మాగనూర్ పంచాయితీకి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు.పుంజనుర్ శశికళ,ఈడిగి రాధిక,దండు నందిని నామినేషన్లు దాఖలు చేశారు.అలాగే మండలంలోని 16 పంచాయితీలకు నామినేషన్లు దాఖలు చేశారు.

## నామినేషన్ వేసిన బీఆర్ఎస్ బిజెపి ఉమ్మడి అభ్యర్థి



**చిన్నంబావి డిసెంబర్ 4 జనం సాక్షి**
చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం గ్రామపంచాయతీలో బీఆర్ఎస్, బిజెపి బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి బొందిలి కమలాబాయి నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జామియా మజీద్ నూతన కమిటీ అధ్యక్షులుగా ఆయుబ్ ఖన్ ఏకగ్రీవ ఎన్నిక

**అమరచింత జనం సాక్షి డిసెంబర్ 4**
పట్టణంలో జామియా మజీద్‌లో గురువారం జరిగిన ముస్లిం పట్టణ మైనార్టీ కమిటీ సమావేశంలో నిర్వహించగా ఏకగ్రీవంగా నూతన పట్టణ జామియా మజీద్ అధ్యక్షులుగా అయూబ్ ఖాన్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మసీద్ కమిటీ పెద్దలు తెలిపారు. ఈ సమావేశంలో మసీద్ కమిటీ పెద్దలు ఇస్మాయిల్. ఫరీద్. ఏ.బి. నిస్సార్. ఇక్బాల్. మైనద్దీన్. షబ్బీర్. ఫయాజ్. నిస్సార్. సోనీ అక్బర్. ఖాజా హుస్సేన్.రఫీ. సోనీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.





## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ

**మల్దకల్ డిసెంబర్ 4 (జనంసాక్షి)**
మండల పరిధిలోని ఉలిగేపల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం మండల విద్యాధికారి సురేష్ ప్రార్థనా సమయంలో సందర్శించారు. తరువాత ఉపాధ్యాయుల బోధనను విద్యార్థుల అభ్యసనా సామర్థ్యములను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.తదనంతరము బిజ్వారంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనమును పరిశీలించి విద్యార్థుల కు శుభ్రమైన నాణ్యతతో కూడిన మెనూ ప్రకారం మంచి ఆహారాన్ని అందించాలని లేనిచో వంట వారిపై కఠిన చర్యలు తప్పవని ఎంఈఓ హెచ్చరించారు.

## ఎలక్షన్ నామినేషన్ ప్రశాంతంగా జరగాలి

**- ఆర్డిఓ మాధవి**




**ఉప్పునుంతల జనం సాక్షి :** గ్రామపంచాయతీ నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించాలని అచ్చంపేట ఆర్డీవో మాధవి అన్నారు మండల కేంద్రమైన ఉప్పునుంతల ఎలక్షన్ కేంద్రాన్ని గురువారం ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్షన్ నామినేషన్ పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని అదేవిధంగా నామినేషన్ దరఖాస్తు పత్రంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు వారు సూచించారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు తాసిల్దార్ అద్దంకి సునీత మండల పరిషత్ అధికారి వరుణ్ తేజ్ ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అవదూత గిరి మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్నా

**- రుద్ర గాయత్రి**

**మునిపల్లి, డిసెంబర్ 04( జనం సాక్షి)**
దత్త జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చిన్న చెల్మెడ గ్రామపంచాయతీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అభ్యర్థి రుద్ర గాయత్రి ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవదూత గిరి మహారాజ్ ను దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రుద్ర కృష్ణ, మాజీ సర్పంచ్ గాజుల బాల కిష్టయ్య, వార్డు అభ్యర్థులు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఘనంగా దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు

**తూప్రాన్, డిసెంబర్ 4(జనం సాక్షి):**
తూప్రాన్ మండలం వెంకటాపురం (పి.టి) గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయం ప్రాంగణంలో గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, దేవి ఉపాసకుడు, యజ్ఞ క్రతువు బ్రహ్మ శ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు విశేషంగా హాజరయ్యారు. ఉదయం 10 గంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు, హెూమాలు, అర్చనలు వైదిక మంత్రోచ్చారణల



మధ్య నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి దత్త భిక్ష కార్యక్రమం జరపడం జరిగింది. పరిసర ప్రాంతాల భక్తులు సకుటుంబ సపరివారాలతో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలను పొందే భాగ్యం కలిగిందని బ్రహ్మశ్రీ రవీంద్ర శర్మ తెలిపారు. గురువారం సాయంత్రం 6 గంటలకు తూప్రాన్ శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయంలో కూడా శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు భక్తి భావంతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు, దత్త భిక్ష కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సోమయాజుల సాయి శర్మ పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీలకు అఫిడవిట్ అవసరం లేదు

**- మీసేవ కేంద్రాలు ప్రజలపై అదనపు భారం మోప వద్దు**

**- తాసిల్దార్ అద్దంకి సునీత**

**ఉప్పునుంతల జనం సాక్షి :** ఎస్సీ ఎస్టీలకు అఫిడవిట్ అవసరం లేదని ఉప్పునుంతల మండల తాసిల్దార్ అద్దంకి సునీత గురువారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు క్యాస్ట్ అప్లై చేసేందుకు ఇక మీదట అఫిడవిట్ అవసరం లేదని అన్నారు. తాసిల్దార్ కార్యాలయం లోనే పరిశీలిస్తారని అదేవిధంగా మీసేవ నిర్వాహకులు డబ్బులకు ఆశపడి ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వకూడదని ప్రభుత్వం



నిర్దేశించిన నిబంధనల ప్రకారం నడుచుకోవాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## శ్రీరంగాపురంలో జోరుగా నామినేషన్లు

**శ్రీరంగాపూర్ డిసెంబర్ 4 జనం సాక్షి**
శ్రీరంగాపురం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మూడవ విడత గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్లకు నామినేషన్ కార్యక్రమంలో ఈరోజు వివిధ గ్రామాలలో నామినేషన్లు స్వీకరించిన గ్రామాల వారీగా వివరాలు జానంపేట సర్పంచు 4 వార్డు మెంబర్లు 8 నామినేషన్లు, కంబాలాపూర్ 4 సర్పంచుకు వార్డు మెంబర్లు 17నామినేషన్ , నాగరాల వార్డు మెంబర్ 10నామినేషన్లు, నాగసాని పల్లె సర్పంచ్ 1 వార్డు మెంబర్ 2 నామినేషన్లు, సేరుపల్లె ఈరోజు ఒక్క నామినేషన్ కూడా నమోదు కాలేదు, శ్రీరంగాపురం 3సర్పంచ్ 14 వార్డు మెంబర్లు నామినేషన్స్, తాటిపాములకు సర్పంచ్ కు 4 వార్డు మెంబర్లు 12, వెంకటాపూర్ సర్పంచుకు 3వార్డు మెంబర్లు 9, మాత్రమే నామినేషన్ దాఖలు చేయడం జరిగినది. మండలంలో ఎనిమిది గ్రామపంచాయతీలలో మొత్తము సర్పంచ్ 19కువార్డు మెంబర్లకు72 ఈరోజు నామినేషన్ సమర్పించినట్లు మండల ఎంపీడీవో రవి నారాయణ , ఎమ్మార్వో రాజు,ఎంపీ ఓ రాజు ,వివరాలు తెలియజేశారు.

## సర్పంచ్ స్థానానికి 2వ రోజు 35 నామినేషన్ల దాఖలు



**- మండల ఎన్నికల అధికారిణి ఇఫత్**

**న్యాల్ కల్, డిసెంబర్ 04, (జనం సాక్షి) :**
మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఈ నెల 4, గురువారం రెండవ రోజు సర్పంచ్ పదవి కోసం 35కు పైగా నామినేషన్లు దాఖలు అయ్యాయని మండల ఎన్నికల అధికారిణి, ఎంపీడీఓ ఇఫత్ తెలిపారు. మండలంలోని 38 గ్రామ పంచాయతీలో గాను తొలి రోజు సర్పంచుల పోటీ కోసం 15, మండలంలోని 332 వార్డు సభ్యులగాను 17 గురు వార్డు సభ్యులు నామినేషన్లను దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 4 గురువారం రోజున మండలంలోని 5 నామినేషన్ కేంద్రాల్లో దాదాపు 35కు పైగా దాఖలు చేశారు.
శుక్రవారం 5న క్లస్టర్ల వారిగా కేటాయించిన నామినేషన్ కేంద్రాల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ ముగియనుందని మం డల ఎన్నికల అధికారిణి పేర్కొన్నారు. ఐదు గంటల లోపు నామినేషన్ల కోసం వరసలో ఉన్న అభ్యర్థులను మాత్రమే నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం ఉందని ఎన్నికల అధికారిణి తెలిపారు.



## మహిళ మనస్థాపంతో ఆత్మహత్యాయత్నం

గద్వాల టౌన్ డిసెంబర్ 4 (జనంసాక్షి):
గద్వాల మండలం మేల్లచెరువు గ్రామానికి చెందిన స్వప్న అనే మహిళ మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.తమ కుటుంబానికి చెందిన స్థలాన్ని ఇతరులు ఆక్రమిస్తూ ఇల్లు నిర్మించడానికి ప్రయత్నించడంతో స్వప్న తీవ్ర ఆవేదనకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గ్రామ పెద్దలు స్థలానికి సంబంధించిన పత్రాలను పరిశీలించి మాకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ఈ స్థలం మాది మీరు ఎవరి దగ్గరికి వెళ్తారో వెళ్ళండి అంటూ వారు వారి కుటుంబ సభ్యులు దుర్భాషలాడి నాపై నా భర్తపై దాడి చేశారని స్వప్న కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనతో తీవ్ర మనస్థాపానికి గురైన స్వప్న తన చేతి మణికట్టు కోసుకుని ఆత్మహత్యాయత్నంకు పాల్పడినట్లు సమాచారం. గాయపడిన స్వప్న ను కుటుంబ సభ్యులు వెంటనే గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ఆమెకు చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంలో రూరల్ ఎస్సై శ్రీకాంత్‌ను సంప్రదించగా పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నివాస స్థల రిజిస్ట్రేషన్ చేయొద్దు

**జడ్చర్ల, డిసెంబర్ 4 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం భూముల సర్వే నెంబర్ లు 160 లో (5-23), 157 లో (3-10) లలో ప్లాట్లుగా చేసి అమ్మడం, కొనడం చేయరాదని సామాజిక వేత్త, దేవాలయ భూముల పరిరక్షణ కమిటీ సభ్యులు సి. అనిల్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం దేవాలయ భూములకు సంబంధించి సర్వే నెంబర్లలో ప్లాట్లుగా విక్రయిస్తున్న, కొంటున్న వాటికి రిజిస్ట్రేషన్లు చేయకూడదని జడ్చర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సర్వే నెంబర్లలో ఎలాంటి బై నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్లకు వచ్చిన చేయ కూడదని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎంబి బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# వైభవంగా పడమటి అంజన్న రథోత్సవం

మక్తల్, డిసెంబర్ 04 (జనంసాక్షి)
మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో వెలిసిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా గురువారం స్వామివారి రథోత్సవం సందర్భంగా భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారికి జ్యోతులు మోసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతర ప్రాంగణంలోనే పిండి వంటలు చేసుకుని నైవేద్యం సమర్పించి దాసంగాలు పెడుతున్నారు. ముంబై, సోలాపూర్, పూణే, అంబర్నాథ్, యాదగిరి, గుల్బర్గా, హైదరాబాద్, ఆదోని వంటి సుదూర ప్రాంతాల నుండి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. మున్సిపల్ కమిషనర్ స్వామి వారి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం సాయంత్రం రథోత్సవం సందర్భంగా రంగుల పూలతో అలంకరించి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని రథోత్సవం పై ఉంచారు. ప్రత్యేక







పూజల అనంతరం రథాన్ని లాగటానికి భక్తులు పోటీపడ్డారు. స్వామివారి రథోత్సా న్ని బాలాంజనేయ స్వామి దేవాలయం వరకు లాగి అక్కడ పూజలు అనంతరం మళ్లీ రథోత్సవాన్ని యధా స్థానానికి లాగారు. స్వామి వారి దర్శనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయం కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేశారు.

# తెలంగాణలో రజాకార్ల పాలన

**వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ**



వనపర్తి బ్యూరో్ డిసెంబర్ 4 జనం సాక్షి
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం ఓటు బ్యాంకు కోసం లాలూచీపడి,రజాకార్ల పాలన కొనసాగుతుందని, సీఎం రేవంత్ రెడ్డి హిందువుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ మండిపడ్డారు.గురువారం నాడు వనపర్తి రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి డి నారాయణ మాట్లాడుతూ హిందువుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని, మతిస్థిమితం లేకుండా, ఎప్పుడు ఏం మాట్లాడాలో అర్థం కాక, ఎంఐఎం చేతుల్లో ఓటు బ్యాంకు కోసం లాలూచీపడి, తెలంగాణలో రజాకార్ల పాలన కొనసాగుతోందని,రాష్ట్రంలో హిందూ దేవాలయంలోపై దాడులు భౌతికంగా దాడులకు పాల్పడుతున్నారని, శాంతి భద్రతకు విఘాతం కల్పిస్తూ పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు హిందూమతం పైన విషం చిమ్ముతూ, హిందుగాళ్లు బందుగాళ్ళు అంటే, టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారు, టిఆర్ఎస్ నాయకులకు పట్టిన గతే మీక్కూడా పడుతుందని హెచ్చరించారు. హిందువులు ఐక్యంగా ఉండి,హిందూ ధర్మం కోసం పోరాడాలని, సీఎం రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి బేషరతుగాక్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి స్థానిక సంస్థల ఇంచార్జ్ మెంటం పల్లి పురుషోత్తం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు కల్పన, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ సుమిత్రమ్మ జిల్లా కార్యదర్శి బాలనగర్ సూరి కాటమోని కృష్ణ గౌడ్ జిల్లా కోశాధికారి కుమారస్వామి జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాములు, దాసరాజు ప్రవీణ్, బత్తిని మధుసూదన్ పీఎం రాము రాయన్న విజయసాగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోని నవీన్ అరవింద్ పట్టణ ఉపాధ్యక్షులు ఉపేందర్ యాదవ్ ఉండే కోటి అంజి యువమోర్చా నాయకులు రాజు భాయ్ ఓబీసీ మోర్చ నాయకులు రవి పట్టణ కోశాధికారి కునం శ్రీకాంత్ ఎస్సీ మోర్చా నాయకులు చాణిక్య, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శ్రీ దత్తాత్రేయ జయంతి



జడ్చర్ల, డిసెంబర్ 4 (జనంసాక్షి): శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి పురస్కరించుకొని పట్టణంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న దత్త మందిరంలో పంచామృతాభిషేకం చేసి స్వామిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. దత్త జయంతి పురస్కరించుకొని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, స్థానిక కౌన్సిలర్లతో కలిసి దత్తాత్రేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంతన్‌గోడ్ బీఎస్పీ సర్పంచ్ అభ్యర్థిగా గువ్వల తిరుపతి నామినేషన్



మక్తల్, డిసెంబర్ 4 (జనంసాక్షి )
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మంతన్‌గోడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బహుజన్ సమాజ్ పార్టీ తరఫున ఆ పార్టీ నారాయణపేట జిల్లా ఇంచార్జి గువ్వల తిరుపతి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు 11వ వార్డు సభ్యురాలిగా బుడ్డరుక్క పవిత్ర, 8వ వార్డు సభ్యురాలిగా జట్రం కవిత స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జోన్ ఇంచార్జ్ జట్ల నరేందర్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి కోసం నిబద్ధత గల బీఎస్పీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలు తమ విలువైన ఓటును డబ్బుకు, మద్యానికి అమ్ముకోవద్దని, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా పడమటి అంజన్న రథోత్సవం..



మక్తల్, డిసెంబర్ 04 (జనంసాక్షి)
మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి రథోత్సవం అట్టహాసంగా జరిగింది. గురువారం సాయంత్రం 6 గంటలకు రథోత్సవాన్ని తిలకించేందుకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు క్యూలు కట్టారు. దీంతో దర్శనానికి కనీసం గంట నుంచి రెండు గంటల వరకు సమయం పట్టింది. ఇటు ఆలయ కోనేరును పునర్ వైభవానికి తీసుకువచ్చి భక్తులకు మంత్రి శ్రీహరి అందుబాటులో ఉంచడంతో, అందరూ కోనేరులో స్నానమాచరించి స్వామివారిని



దర్శించుకున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం తరలివచ్చిన భక్తులు స్వామివారికి జ్యోతులు మోసి, మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎటు మున్సిపాలిటీ కార్యాలయం నుంచి కమిషనర్ శ్రీరాములు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతి ఏడాది మాదిరిగానే మంత్రి వాకిటి శ్రీహరి తెల్లవారుజామునే స్వామి వారికి తలనీలాలు సమర్పించి, కోనేరులో స్నానమాచరించి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తో పాటు, బిజెపి నాయకులు బి కొండయ్య, మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, నరసింహ గౌడ్ రాజుల ఆశి రెడ్డి శ్రీనివాస్ గుప్తా కట్టా సురేష్ గుప్తా, ఇతర నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ చుట్టూ పరిసరాల్లో భక్తులు వంటలు చేసుకునేందుకు నీటి సౌకర్యంతో పాటు, మరుగుదొడ్ల ఇతరాని సౌకర్యాలను కల్పించారు.



పోలీసులు సైతం 24 గంటల పాటు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. అత్యవసర సమయాల్లో వైద్య సిబ్బందిని సైతం అందుబాటులో ఉంచారు. మున్సిపాలిటీ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ జాతర మైదానాన్ని పూర్తిగా భక్తులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు






లేకుండా రథోత్సవం ప్రశాంతంగా జరగడంతో ఆలయ ధర్మకర్త ప్రాణేశారి, ఈవో కవిత సహకరించిన సిబ్బందికి, అలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు. శు క్రవారం సాయంత్రం జరిగే పాల ఉట్లతో బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టాలు పూర్తయినట్లు అవుతుందని తెలిపారు.

# గురుపీఠంలో మర్మోగిన గురుస్మరణ



**శివ్వంపేట డిసెంబర్ 4 జనంసాక్షి:** గురుపూర్ణిమ, దత్తాత్రేయ జయంతిని పరిష్కరించుకొని శివంపేట మండలం గూడూరు గ్రామ శివారులో కొలువైన గురుపీఠంలో ఉన్న మూలమూర్తి శ్రీపాద వల్లభుల దత్తాత్రేయ మహాస్వామి క్షేత్రంలో దత్తస్వామి వారికి గురుపీఠం అర్చకులైన శక్తి తివారి, ఆశు తివారి ల పర్యవేక్షణలో గురువారం పంచామృతాలతో అభిషేకాలు, దత్త హెూమము, విశేష పూజలు ఘనంగా చేపట్టారు. ఈ పూజాది కతృవులన్నీ గురుపీఠం ఫౌండర్ చైర్మన్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి. గురువారం పౌర్ణమి రెండు కలిసి రావడంతో ఉమ్మడి జిల్లాతో పాటుగా జంట నగరాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో గురుపీఠం కు తరలివచ్చి దేవాలయంలో కొలువైన సాయిబాబాను, దత్తాత్రేయ మహాస్వాముల వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేపట్టారు. అదేవిధంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, మాజీ జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తా, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, కె హెచ్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ కల్లూరి హనుమంతరావు కూడా గురుపీఠం లో పూజలు నిర్వహించారు. దత్త జయంతి తరలి వచ్చిన భక్తులకు శెట్టిపల్లి భిక్షపతి గౌడ్ తో పాటుగా ఆయన కుటుంబం అన్నదానం చేశారు. అనంతరం గురు పీఠం చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ స్థాపితమైన అనతి కాలంలోనే దిన దిన ప్రావర్ధమానమవుతూ భక్తుల యొక్క కోరికలు తీర్చే కొంగుబంగారంగా, దైవ భూమిగా ఈ గురుపీఠం పరిడవిల్లు తుందన్నారు. ఈ కార్యక్రమంలో గురుపీఠం ట్రస్టు సభ్యులు రమాదేవి, శ్రీనివాస్ గౌడ్, రమణ గౌడ్, రాజాం బిక్షపతి యాదవ్, నోముల హన్మంత్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, నాయకులు జంగం వెంకటేష్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, విశ్వ శ్రీ లా చాంబర్స్ సిబ్బంది లిఖీత, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ లతో పాటు సిబ్బంది కొంతాన్ పల్లి సత్యనారాయణ, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

- స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి
- పెద్దగూడెం గ్రామంలో బిజెపిలోకి భారీగా చేరికలు



**వనపర్తి బ్యూరో డిసెంబర్ 4 జనం సాక్షి**
ఆరు గ్యారెంటీలతో, 420 హామీ అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని,స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి అన్నారు.వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ నాయకత్వంలో మండల ఉపాధ్యక్షులు కొత్ర రాజేష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నుండి తోకల తిరుమలయ్య తన అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. జరిగిన సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి. జడ్పీ మాజీ చైర్మన్, లోకనాథ్ రెడ్డి లు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజలలో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, నిన్న ఖిల్లా ఘనపూర్ మండలంలో పెద్ద ఎత్తున రాష్ట్ర కార్యాలయంలో బిజెపి పార్టీలో చేరారని,నేడు రాజేష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నుండి గతంలో ఇండిపెండెంట్ సర్పంచి పోటీ చేసి పెద్ద ఎత్తున ఓట్లు సంపాదించిన, తోకల తిరుమలయ్య బిజెపి లో చేరడం సంతోషకరమని, పెద్దగూడెం గ్రామ సర్పంచ్ గా బిజెపి పార్టీ నుంచి నామినేషన్ వేసిన రాజేష్ భార్య విద్యాలక్ష్మికి ,తోకల తిరుమలయ్య పార్టీలో చేరడంతో పెద్ద ఎత్తున బలం చేకూరుందని, పెద్దగూడెం గ్రామపంచాయతీ భవనంపై మొదటిసారిగా బిజెపి జెండా ఎగరబోతుందని ధీమా వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి కనీసం, ఒక హామీని ఒక గ్యారెంటీని అమలు చేయలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతులెత్తేసిందని, వనపర్తి జిల్లాలో అధికార కాంగ్రెస్ బిజెపి పార్టీ ప్రత్యామ్నాయమని జిల్లాలో ఎమ్మెల్యే ,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మధ్య వర్గ పోరుకు కొత్తగా డిసిసి అధ్యక్షులుగా మూడో వ్యక్తిని తీసుకువచ్చి, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లాలో మూడు ముక్కలాటగా తయారైందని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయడానికి పార్టీ నాయకులు ముందుకు రావడం లేదని ఎద్దేవా చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ పాల్గొన్నారు.



# మెదక్ పట్టణంలో త్వరలో సాండ్ బజార్

**- సాండ్ బజార్‌తో ఇసుక అక్రమ రవాణాకు చెక్**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 4 (జనం సాక్షి):** సాండ్ బజార్ తో ఇసుక అక్రమ రవాణాకు చెక్ పడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అన్నారు. మెదక్ పట్టణంలో నూతనంగా నిర్మించబడుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు త్వరలో ఇసుక సమస్య తీరబోతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో సాండ్ బజార్ను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. పట్టణంలోని ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు ఇసుక సమస్యను పరిష్కరించ డానికి, మంచి చవకైన, నాణ్యమైన ఇసుకను ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు అందించడానికి త్వరలోనే సాండ్ బజార్ ప్రారంభిస్తున్నామన్నారు. సాండ్ బజార్లో ఒక మెట్రిక్ టన్ ఇసుక సుమారుగా 1200 రూపాయలకే లభిస్తుందని,. నూతనంగా ప్రారంభించుకోబోయే సాండ్ బజార్లో 1000 మెట్రిక్ టన్నుల ఇసుక స్టాక్ ఇప్పటికే వచ్చి ఉన్నట్లు తెలిపారు. సౌండ్ బజార్ త్వరగా ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సాండ్ బజార్ ఏర్పాటైన తర్వాత ఇసుక అక్రమ రవాణా నిర్మూలించగలం అని తెలిపారు. సంజయ్ కుమార్, లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

# లింగాల శ్రీనివాస్ నామినేషన్

**హుస్నాబాద్ డిసెంబర్ 4 జనం సాక్షి :**



తెలంగాణ రాష్ట్ర రెండో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామ సర్పంచ్ పదవికి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా లింగాల శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రామవరం ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగి అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తానని సర్పంచ్ అంటే ప్రజా సేవకుడు అని అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా వనదుర్గమ్మ పల్లకీ సేవా



**పాపన్నపేట, డిసెంబర్ 4 (జనంసాక్షి)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. గురువారం పౌర్ణమి పురస్కరించుకొని వనదుర్గా క్షేత్రంలో పల్లకీ సేవా వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని పల్లకీ లో ప్రతిష్టించి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ అమ్మవారి కీ ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకీ ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మాతను దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్రామ ప్రజల ఆధర్నే నా బలం

**మర్రిపల్లి సర్పంచ్ అభ్యర్థి సత్తు భూపాల్ రావు**

**మరోసారి అధిక నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**

**ఉప్పునుంతల జనం సాక్షి:**



మర్రిపల్లి గ్రామ ప్రజలు నాపై చూపిస్తున్న ఆదర్నే నా బలమని మరిపల్లి సర్పంచ్ అభ్యర్థి సత్తు భూపాల్ రావు అన్నారు. గురువారం మరిపల్లి సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ ఆయన వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాపై చూపిస్తున్న ఆదరణ విశ్వాసం మరవలేనివి అని ఉద్ఘటించారు. మరోసారి సర్పంచి పదవికి పోటీ చేస్తున్న ఆయన ఎన్నికల్లో విజయం సాధించి గ్రామ అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన జనం సాక్షి పత్రికతో మాట్లాడుతూ ప్రజలు సర్పంచ్ అభ్యర్థిగా నన్ను గెలిపించినట్లయితే నాకున్న రాజకీయ అనుభవంతో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని ప్రజలకు హామీ ఇచ్చారు పదవి ఉన్నా లేకున్నా నిరంతరం గ్రామంలోనే ఉంటూ ప్రజల శ్రేయస్సు కోరే వ్యక్తిని దానికి నిదర్శనమే ప్రజలు చూపిస్తున్న ఆదరణ అని వారన్నారు. రాబోయే ఐదేళ్లలో మర్రిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా ఏకైక ఎజెండా అని వారు అన్నారు. ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని ఆయన గ్రామస్తులను అభ్యర్థించారు గ్రామస్తుల నమ్మకాన్ని అభిమానాన్ని నిలబెట్టుకుంటానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# నగదు రూ 50 వేలకు మించితే సీజ్

**- సీఐ విష్ణువర్ధన్ రెడ్డి**

**వెల్దండ డిసెంబర్ 4 (జనంసాక్షి) :**
గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో రూ.50 తీసుకెళ్తే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ – శ్రీశైలం ప్రధాన రహదారిపై జిల్లా సరిహద్దులో కొత్ర తండా ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను సీఐ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనలను ప్రతీ ఒక్కరూ పాటించాలని ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా రూ. 50 వేలకు నుంచి మద్యం తరలించడం ఓటర్లను ప్రలోభ పెట్టడం చీరలు వంటి వాటిని ఎట్టి పరిస్థితిలో అక్రమంగా తరలించరాదన్నారు. ఆయన వెంట రహదారులు, భవన నిర్మాణ శాఖ డిఈఈ వెంకటస్వామి, సిబ్బంది శ్యాంసుందర్ , తిరుమల్ రావు, అంజి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిద్రమత్తు వీడని వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

- ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా...సీఎం ఫోటో మార్చరా...?
- దసరా పండుగ నుంచి బయో కెమిస్ట్రీ పరీక్షలకు తీవ్ర అంతరాయం
- లక్షల రూపాయల ప్రజాధనంతో వెచ్చించిన జనరేటర్ నిరుపయోగం
- తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రంపై అధికారుల పర్యవేక్షణ కరువు
- సీఎం చిత్రపటంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి
- బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్







**వనపర్తి బ్యూరో డిసెంబర్ 4 జనంసాక్షి**
వనపర్తి జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిద్రమత్తు వీడటం లేదని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ మండిపడ్డారు.గురువారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం వెనక వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణలో ఉన్న తెలంగాణ డయాగ్నొస్టిక్ డిస్ట్రిక్ట్ హబ్ ను జెఏసి నాయకులతో కలిసి సందర్శించారు. టీ హబ్ లో నెలకొన్న సమస్యలపై రాచాల విలేకరులతో మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు టి హబ్ పై పూర్తిగా నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా...నేటికీ ఇంకా కెసిఆర్, హరీష్ రావులతో కూడిన ఫ్లెక్సీనే టీ హబ్ ముందు పెట్టడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అంటే అధికారులకు లెక్క లేదా? లేక వివక్ష చూపుతున్నారా అని ఫైర్ అయ్యారు.టీ హబ్ వ్యవహారం చూస్తుంటే ప్రభుత్వాన్ని ప్రజల్లో బద్నాం చేయాలని టీ హబ్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కుమ్మక్కై చేస్తున్న కుట్రలా అనిపిస్తుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.హబ్ లో ఎంతో అధునాతన బయో కెమిస్ట్రీ యంత్రం చెడిపోతే నెలలు గడుస్తున్నా కూడా మరమ్మత్తులు చేయించడం లేదని, ఫలితంగా ప్రజలు, రోగులు వైద్య పరీక్షల కోసం ప్రైవేట్ కేంద్రాలను ఆశ్రయించి జేబులు ఖాళీ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్న కొందరు వైద్యుల వల్ల టీ హబ్ నిర్లక్ష్యానికి గురవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రూ.17 లక్షల ప్రజాధనం వెచ్చించి ఏర్పాటు చేసిన జనరేటర్ కూడా నిరుపయోగంగా మారిందని, ప్రస్తుతం సిటీ స్కానింగ్ ఎక్సరేలు తీయాలంటే ఉన్న జనరేటర్ సామర్థ్యం సరిపోవడం లేదన్నారు.కరెంటు పోతే టీ హబ్ లో సేవలు నిలిచిపోయే దుస్థితి నెలకొందని, తక్షణమే ఈ హబ్ లోని బయో కెమిస్ట్రీ యంత్రాన్ని మరమ్మత్తులు చేసి, టీహబ్ కు అవసరమైన సామర్థ్యం కలిగిన జనరేటర్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చిత్రపటాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టరును కోరారు.స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఉన్న నియోజకవర్గంలోనే ఈ విధంగా వివక్ష చూపడం అధికారుల విధుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు, రమేష్ గౌడ్, నరేందర్ సాగర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో నకిలీ సర్టిఫికెట్ ఆరోపణలపై వివాదం తీవ్రం

**హుస్నాబాద్, డిసెంబర్ 4 జనం సాక్షి:**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గౌరెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నర్సింగ్ తండా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న బర్రె శ్రీనివాస్ రెడ్డి సన్నాఫ్ సాయి రెడ్డి మల్లారం వాస్తవ్యుడు నకిలీ కుల ధ్రువపత్రం సమర్పించి ఉద్యోగం పొందినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికంగా ఈ విషయం పెద్ద చర్చనీయాంశంగా మారింది.

ఫిర్యాదుదారుల వివరాల ప్రకారం, ఆ ఉపాధ్యాయుడు ఇంటర్మీడియట్ కాలంలో బీసీ కోటాలో రాయడానికి అవసరమైన అర్హతలు లేనప్పటికీ, ఓబీసీ వర్గానికి చెందినట్లు చూపిస్తూ నకిలీ ధ్రువపత్రాలు సమర్పించాడని ఆరోపిస్తున్నారు.

ఈ పత్రాలతో వరంగల్ ప్రభుత్వ డైట్ కళాశాలలో ఇంటర్మీడియట్లో 45 మార్కులుశాతం లేనప్పటికీ బీసీ సర్టిఫికెట్ తో టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసి, అనంతరం 1998 డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి.
అదే సమయంలో, ఒక అసలు అర్హత ఉన్న అభ్యర్థి ఉద్యోగానికి నోచుకోకుండా, నకిలీ పత్రాలతో ఎంపికయ్యాడని మున్నూరు కాపు సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు.

ఉద్యోగ సంబంధిత పత్రాలు, ముఖ్యంగా ఇంటర్మీడియట్ మెమో, 1981. 1983 మధ్య హుజురాబాద్ ప్రభుత్వ కళాశాలలో చదివాడు ఈ విషయమై ఆర్టీఐ ద్వారా కోరినప్పటికీ ఇప్పటివరకు సమాచారం ఇవ్వడం లేదని అది నా పర్సనల్ వ్యవహారం అని అంటున్నాడని ఇంతవరకు దానికి సంబంధించిన సమాచారం అందలేదని ఫిర్యాదుదారులు చెబుతున్నారు.

అలాగే, కుటుంబ సభ్యుల అందరికీ రేషన్ కార్డు లుఉన్నప్పటికీ, వాళ్ల తండ్రి కి సంబంధించి వాళ్ల తండ్రి ప్రైవేటు వైద్యం చేయించుకుంటే అట్టి బిల్లులు సంపాదించి ప్రభుత్వ ఉద్యోగుల వైద్య రీయింబర్స్‌మెంట్ బిల్లులునిబంధనలను ఉల్లంఘించి 52,000 రూపాయల బిల్లులను పొంది వారి తల్లిదండ్రులకు ఇవ్వకుండా ఇతడే వాడుకున్నాడనిఆరోపణలు ఉన్నాయి.

ఈ అంశంపై ఎంఈఓ వద్ద విచారణ కోరగా, వాళ్ల తండ్రి పేరు మీద మెడికల్ రీయంబర్స్మెంట్ పెట్టుకున్న విషయము నిజమేనని తెలిపాడుసంబంధిత వాళ్ల తల్లిదండ్రులకు రేషన్ కార్డు ఉన్నప్పటికీ మెడికల్ రియంబర్స్మెంట్ పొందిన శ్రీనివాస్ రెడ్డి పై విచారణ చేసి దానిపై పైస్థాయిలో విచారణ జరిపించాలి.

మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ, “ఈ ఆరోపణలు నిజమైతే ఇది అర్హులైన అభ్యర్థులకు జరిగే తీవ్ర అన్యాయం. ప్రభుత్వమే ఈ అంశంపై శాఖాపరమైన విచారణ జరిపించి, నిజాలను బయటపెట్టాలి,” అని కోరారు.

# సోషల్ మీడియాపై పోలీసుల నిఘా



**వెల్దండ డిసెంబర్ 4 (జనంసాక్షి) :**
మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మరియు కార్యకర్తలు ఎవరైనా సోషల్ మీడియాలో కించపరిచే విధంగా పోస్టులు చేయరాదని ఎస్సై కురుమూర్తి హెచ్చరించారు. సోషల్ మీడియా గ్రూపులలో ఇతర పార్టీల నేతలను వారి మనోభావాలను దెబ్బతీసి కించపరిచే విధంగా పోస్టులు పెట్టరాదని హెచ్చరించారు. ఇట్టి నిబంధనను అతిక్రమించి ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రూప్ అడ్మిన్ లపై కూడా చట్టపైనమైన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

# ఊరి అభివృద్ధి కోసమై మీ బిడ్డనే వస్తున్నా..

## సర్పంచ్ అభ్యర్థిగా జే శివ రాముడు నామినేషన్

- తరలివచ్చిన అధిక సంఖ్యలో గ్రామ పెద్దలు, ప్రజలు



**మానవపాడు, డిసెంబర్ 4 (జనం సాక్షి,)**
జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రంలోని.. మానవపాడు గ్రామానికి చెందిన జే శివరాముడు తండ్రి పేరు జె వెంకన్న అను వ్యక్తి గ్రామ ఊరి అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థిగా మానవపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పెద్దల సమక్షంలో.. వారి సూచన మేరకు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి జే శివ రాముడు మాట్లాడుతూ.. గ్రామ సమస్యలపై పూర్తి అవగాహనపై ఉంది అని గ్రామస్తులకు మరియు ముఖ్యంగా వార్డు సభ్యుల సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని.. మీ ఇంట్లో సభ్యుడిగా ఒక తమ్ముడిలా ఒక అన్నలా ఒక కొడుకులా, మీకు తోడు ఉంటానని. గ్రామంలోని సమస్యలను పంచాయతీ అధికారులకు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి జే శివరాముడు ప్రకటించారు. కాబట్టి గ్రామ ప్రజలందరూ ఊరి అభివృద్ధి కోసం మార్పు కోసం ఘనమైన అఖండ మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నానని ఆయన అన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా నాతోపాటు, ప్రతి వార్డు సభ్యున్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఊరి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని జె శివరాముడు అన్నారు. వచ్చిన అవకాశంతో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని గ్రామ పెద్దల సమక్షంలో ఆయన అన్నారు. గురువారం గ్రామంలోని అన్ని దేవాలయాలను, మరియు దర్గాలోని ప్రత్యేక పూజలు నిర్వహించి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

# మంత్రి మాటకి దిక్కు లేదా?

- కష్టపడ్డ కార్యకర్తలకు స్థానం లేదా?
- అసంతృప్తితో కొందరు అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీకి దూరమయ్యే అవకాశం




**వీపనగండ్ల,డిసెంబర్ 5 (జనం సాక్షి)**
తెలంగాణలో స్థానికుల ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. వీపనగండ్ల మం డల కేంద్రంలో స్థానిక ఎన్నికలలో ప్రధాన పార్టీకి చెందిన వ్యక్తికి లభించిన ఆద రణను, స్థానిక మెజారిటీ నాయకుల అభిప్రాయంతో స్థానిక మహిళకు మంత్రి స్థానిక టికెట్ ను కేటాయించారు. ఇద్దరు ముగ్గురు స్థానిక నాయకులు అధి ష్టాన్ని తప్పుదోవ పట్టిస్తూ తమకు అనుకూలంగా ఉండే వారిని కేటాయిం చుకున్నారు. దీనితో స్థానికులు ఒకరోజు ముందు స్వయంగా మంత్రి కేటాయించిన వ్యక్తికి టికెట్ ఇవ్వకుండా ఇతరులకు కేటాయించడంలో మంత్రి మాటకు దిక్కులే లేదా అని స్థానికులు అనుకుంటున్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి, ప్రచారం చేసి గతంలో ప్రస్తుత ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రముఖ పత్రికలో పనిచేస్తూ అధికార పార్టీని తప్పుదోవ పట్టిస్తూ వ్యక్తిని కొందరు నాయకులు తమ స్వార్థం రాజకీయాల కోసం తనకే టికెట్టు కేటాయించుకునేటట్టుగా చేసుకున్నారని స్థానికులు అనుకుంటున్నారు. ఇద్దరు ముగ్గురు నాయకులు తమ స్వార్ధ రాజకీయాల కోసం అధిష్టానాన్ని తప్పుదోవ పట్టియడంతో అధికార పార్టీకి స్థానిక ఎన్నికలలో నష్టం వాటిల్లుతుందని స్థానికులు అనుకుంటున్నారు. ఈ సంఘటనతో ప్రతిపక్ష పార్టీ, వామపక్ష పార్టీలు బలపరిచిన వ్యక్తులు గెలిచే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అనుకుంటున్నారు.